తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

మెదక్ - మహబూబ్‌నగర్

సంగారెడ్డి | సిద్దిపేట

జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్

సోమవారం
17 నవంబర్ 2025

పేజీలు : 10

Follow :



# చలి... బాబోయ్ !

- పంజా విసురుతున్న చలి గాలులు
- సింగిల్ డిజిట్‌కు పడిపోయిన ఉష్ణోగ్రతలు
- ఉదయం 7 గంటలకు కూడా సూర్యుడు ఉదయించడం లేదు
- సాయంత్రం 5 గంటల సమయానికే పొద్దుపోయి, చలి తీవ్రత పెరుగుతోంది.
- చిన్నారులు, వృద్దులు జాగ్రత్తగా ఉండాలని, వెచ్చదనాన్ని ఇచ్చే దుస్తులు ధరించాలి



**నంగునూరు,నవంబర్ 16 (జనం సాక్షి)**
తెలంగాణను మొన్నటిదాకా భారీ వర్షాలు కుదిపేశాయి. ఆ వర్షాల తాకిడికి చేతికొచ్చిన పంటలన్నీ నీటి మునిగి రైతులను కూడా కన్నీటిలో ముంచేశాయి. ఇదిలా ఉండగా.. ప్రస్తుతం తెలంగాణను చలి వణికిస్తోంది. ఉదయం 7 గంటలకు కూడా సూర్యుడు ఉదయించడం లేదు. పొద్దంతా ఎండ బాగా ఉంటోంది. కానీ సాయంత్రం 5 గంటల సమయానికే పొద్దుపోయి, చలి తీవ్రత పెరుగుతోంది. అయితే తాజాగా వాతావరణ శాఖ తెలిపిన వివరాల ప్రకారం ఉత్తర తెలంగాణలోని జిల్లాలలో సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రతలతో చలి తీవ్రత పెరుగుతుందని తెలిపింది. ఈ నెల 11 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా చలి గరిష్ట స్థాయిలో ఉండబోతో ందని వాతావరణ శాఖ నిపుణులు వెల్లడించారు. సాయంత్రం 6 గంటల లోపు ప్రజలు ఇండ్లలోకి చేరుకోవాలని వారు సూచించారు. మరీ ముఖ్యంగా చిన్నారులు, వృద్దులు జాగ్రత్తగా ఉండాలని, వెచ్చదనాన్ని ఇచ్చే దుస్తులు ధరించి, చలి నుంచి మిమ్మల్ని మీరు కాపాడుకోండని తెలిపారు.

మండలంలో చలి తీవ్రత మొదలైంది. అన్ని గ్రామాల్లో ఉష్ణోగ్రతలు తక్కువగా నమోదవుతున్నాయి. మిగతా 8లో..

# చట్టబద్ధతతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి

**జడ్చర్ల బీసీ నేతల డిమాండ్**

**బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలును సీఎం దృష్టికి తీసుకెళ్తా ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి**



**జడ్చర్ల, నవంబర్ 16 (జనంసాక్షి):**
బీసీలకు చట్టబద్ధతతో కూడిన 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని జడ్చర్ల బీసీ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బీసీ జాగృతి సేన, బీసీ జేఏసీ, బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సిగ్నల్ గడ్డ ధర్నా చౌక్‌లో సామాజిక న్యాయ ధర్మ దీక్ష కార్యక్రమాన్ని చేపట్టారు. బీసీ సామాజిక న్యాయ ధర్మ దీక్షకు ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ లు హాజరై తమ మద్దతును తెలిపారు. బీసీ హక్కుల పోరాటానికి మద్దతుగా సంతకాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీసీ వర్గాలు సామాజిక న్యాయం కోసం చేపట్టిన ధర్మదీక్ష ఎంతో సముచితమైనదని, బీసీలకు సమాన అవకాశాలు, న్యాయం రాజకీయ ప్రాతినిథ్యం, ప్రభుత్వంలో సముచిత భాగస్వామ్యం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారని, మిగతా 7లో..

# ధాన్యం కొనుగోలు వెంటనే ప్రారంభించకుంటే ఆందోళన బాట : సిపిఐ



**వనపర్తి బ్యూరో నవంబర్ 16 (జనంసాక్షి)**
పానగల్ మండల గ్రామాల్లో ఇంతవరకు ఒక్క వడ్ల గింజ కొనలేదని పిఎసిఎస్, ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యాన్ని కొనుగోలు వెంటనే ప్రారంభించాలని, లేదంటే రైతులతో కలిసి కేంద్రాల వద్ద ధర్నాలు చేస్తామని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీరామ్ హెచ్చరించారు. పానగల్ మండలం పలు గ్రామాల కేంద్రాల్లో సమస్యలు తెలుసుకున్న వారు కేతపల్లి కేంద్రాన్ని సందర్శించి మాట్లాడారు. ప్రారంభోత్సవాల కోసం ముహూర్తాలు, అతిథుల కోసం వేచి చూడడం సరికాదన్నారు. కేంద్రాల్లో ధాన్యం పోసి 10 నుంచి 21 రోజులుగా ఆరబెట్టారని తేమశాతం మిగతా 8లో..

# విమార్ట్ ప్రారంభించిన మంత్రి రాజనర్సింహ



**సంగారెడ్డి, నవంబర్ 16(జనం సాక్షి)**
జిల్లా కేంద్రమైన సంగారెడ్డి బైపాస్‌లో ఏర్పాటుచేసిన వి మార్ట్‌ను ఆదివారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. రాయికోడ్ మండలం సింగీతం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఆర్. అంబన్న నూతన విమార్ట్ షాపును రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో నిర్మల జగ్గారెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, కురుమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా మిగతా 7లో..

# ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చింది మరచిపోయారా ?

**హరీష్ రావుపై కవిత వ్యాఖ్యలపై ఎమ్మెల్యే ఫైర్**



**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 16 (జనం సాక్షి)**
కారణజన్ముడైన కెసిఆర్ కడుపున కవిత రాక్షసిగా మారిందని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు, ఆందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఫైర్ అయ్యారు. మాజీ మంత్రి హరీష్ రావుపై కవిత చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లు చింత ప్రభాకర్, మాణిక్ రావు, మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, రాష్ట్ర నాయకులు జైపాల్ రెడ్డి మాట్లాడుతూ.... కారణజన్ముడైన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కడుపున పుట్టిన కవిత రాక్షసిగా మిగతా 7లో..



## రోడ్డు ప్రమాదంలో కూతురు మృతి

- తండ్రికి తీవ్ర గాయాలు

**వెల్దండ నవంబర్ 15 ( జనంసాక్షి ) :** వెల్దండ మండలంలోని చెర్కూరు గేటు సమీపంలో హైదరాబాద్ -శ్రీశైలం జాతీయ రహదారిపై శనివారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ద్విచక్ర వాహనం డీసీఎం ఢీకొన్న సంఘటనలో బాలిక (13) అక్కడికక్కడే మృతి చెందింది. తండ్రి మరో కూతురు తీవ్ర గాయాల పాలయ్యారు. స్థానికులు అంబులెన్స్‌లో కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.వంగూరు మండలం నర్సంపల్లి గ్రామానికి చెందిన సురేష్ యాదవ్ హైదరాబాద్ నుండి నర్సంపల్లి గ్రామానికి బైక్ పై వెళుతుండగా చెరుకూరు -పెద్దపూర్ సమీపంలో డీసీఎం వాహనం ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కూతురు అక్కడికక్కడే మరణించింది . ఇద్దరికీ తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు అంబులెన్స్ సహాయంతో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆ సమయంలో హైదరాబాద్ కు వెలుతున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రమాద స్థలానికి చేరుకొని పరిశీలించారు. అవసరమైన చర్యలు తీసుకోని గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు.

## నేటి నుంచి పత్తి కొనుగోలు నిరవదిక బంద్

**నారాయణపేట నవంబర్ 16(జనం సాక్షి):** ఉమ్మడి పాలమూరు జిల్లా లో ఈ నెల 17 నుంచి పత్తి కొనుగోలు బంద్ పాటిస్తున్నట్లు అసోసియేషన్ ఉమ్మడి,పాలమూరు, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పోతిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సిసిఐసి ఎండి, ఇతర అధికారులతో జరిగిన చర్చలు సఫలం కాకపోవడంతో ఈ నెల 17 నుంచి నిరవధిక సమ్మె బంద్ కొనసాగుతుందని తెలిపారు. బంద్‌కు సంపూర్ణ మద్దతు తెలిపి విజయవంతం చేయాలని కోరారు.

## సింగారం బిమక్తల్ రోడ్డును పాలకులు పట్టించుకోండి

- బికేఎస్

**నారాయణపేట నవంబర్ 16(జనం సాక్షి):**

అధ్వాన్నంగా తయారు అయిన మక్తల్ నుంచి సింగారం క్రాస్ రోడ్డు ను పాలకులు పట్టించుకోనీ మరమ్మతులు చేయాలని బికే ఎస్ నాయకులు ఒక ప్రకటనలో కోరారు. మక్తల్ పట్టణం నుండి నారాయణపేట జిల్లా కేంద్రానికి వెళ్లే 30 కిలోమీటర్ల రహదారి అత్యంత అద్వానంగా తయారయిందన్నారు. 60 కిలోమీటర్ల ఉన్న పాలమూరు కి తొం దరగా చేరుకుంటాం కానీ 30 కిలోమీటర్ల ఉన్న నారాయణపీటకు తొందరగా చేరుకోలే మంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చునని అన్నారు. మరీ ముఖ్యంగా మక్తల్ పట్టణ ంలోని ఎస్బిఐ రోడ్డులో పరిస్థితి దారుణంగా తయారైందన్నారు. ఇంత దారుణం అంటే ప్రతి రెండు రోజులకొక భారీ వాహనం రోడ్డుపై గుంతలలో చిక్కుకుంటుందని తెలిపారు. మరో 15 రోజుల్లో మక్తల్ జాతర ప్రారంభమవుతుందనీ ,ఈ జాతరకు వివిధ గ్రామాల నుండి భక్తులు భారీగా తరలివ స్తారను ట్రాక్టర్లు, ఎడ్లబండ్లపై వచ్చే భక్తులకు ఈ రోడ్డులో కుదుపులను, అవస్థలు పడాల్సి వస్తుందనీ పేర్కొన్నారు. ప్రయాణాన్ని వీలైనంత నెమ్మదిగా సాగే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని బీకే ఎస్ జోనల్ కార్యదర్శి వెంకోబా కోరారు.



# మీడియా బలోపేతానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**జడ్చర్ల జర్నలిస్టుల సంక్షేమం కోసం సహాయ సహకారాలు అందిస్తా : ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి**

**జడ్చర్ల, నవంబర్ 16 (జనంసాక్షి):** ప్రజాస్వామ్యంలో అత్యంత ప్రాధాన్యత గల వ్యవస్థ మీడియా రంగమని, ప్రజాస్వామ్య సౌదానికి మూల స్థంభం మీడియా అని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు. జడ్చర్ల లయన్స్ క్లబ్ భవనంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రెస్ క్లబ్ అసోసియేషన్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఘనంగా ప్రారంభించి, జర్నలిజం రంగానికి సంబంధించిన పలు అంశాలపై విలువైన సూచనలు చేశారు. ముందుగా జాతీయ పత్రికా స్వేచ్ఛ దినోత్సవాన్ని పురస్కరించుకొని జర్నలిస్టులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జడ్చర్ల జర్నలిస్టుల సంక్షేమం కోసం పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తానని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో మీడియా పాత్ర అత్యంత ముఖ్యమని, సమాజ అభివృద్ధికి మీడియా కృషి చేయాలని, మీడియా రంగం అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తుందని నిజనిజాలు ప్రజలకు చేరవేయడంలో జర్నలిస్టులు అపారమైన సేవలు అందిస్తున్నారని, వారి సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. జడ్చర్లలో ప్రెస్ క్లబ్ ఏర్పడటం పత్రికా, ఎలక్ట్రానిక్ మీడియా రంగ సమస్యల పరిష్కారానికి భరోసా లభించిందని, జర్నలిస్టులు కలిసి పనిచేసేందుకు ఇది ఒక వేదికగా నిలుస్తుందని అన్నారు. ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం కోసం అన్ని విధాలుగా సహకారం అందిస్తానని, ముందుగా స్థలం ఖరారు చేసుకోవాలని సూచించారు. స్థలం ఖరారు అయితే భవన నిర్మాణం ప్రారంభించు కుందామన్నారు. నియోజకవర్గ కేంద్రంలో నిర్మించే ప్రెస్ క్లబ్ భవనం అందరికి అనుకూలంగా ఉండేలా చేద్దామన్నారు. అంతకుముందు జడ్చర్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వి. కృష్ణ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం కోసం అండగా ఉంటానని ప్రకటించినట్టుగానే ఒక జర్నలిస్టు కంటి శస్త్రచికిత్సకోసం కోసం రూ.1 లక్ష ఇచ్చినందుకు ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్ లో జర్నలిస్టులందరికీ అండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కృష్ణ, ప్రధాన కార్యదర్శి సుల్తాన్, ఉపాధ్యక్షులు శేఖర్, సహాయ కార్యదర్శి మల్లేష్, సభ్యులు టి. శ్రీనివాస్, సంతోషీ కిరణ్మయి, జనంసాక్షి రిపోర్టర్ గోనెల నరేందర్, పత్రిక, ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు, మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత, వార్డు కౌన్సిలర్లు చైతన్య చౌహన్, ఉమాదేవి, రమేష్, నాయకులు నిత్యానందం, బుక్క వెంకటేశం, అల్వాల్ రెడ్డి పాల్గొన్నారు. ప్రెస్ క్లబ్ కార్యాలయ ప్రారంభం, జాతీయ పత్రికాస్వేచ్ఛ దినోత్సవం సందర్భంగా మాజీ మంత్రి డా. లక్ష్మారెడ్డి, మాజి ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ లు హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యాలయం పూజలో కౌన్సిలర్లు లత, జ్యోతి, చైతన్య, నాయకులు ప్రణీల్ చందర్, కోడ్గల్ యాదయ్య, ఎంఈఓ మంజులా దేవి, డా. పెరుమాళ్ల శ్రీనివాస్ రెడ్డి, కాల్వ రాంరెడ్డి, నడిమింటి శ్రీనివాసులు, ఎంచి బాలకృష్ణ లతోపాటు పలు సంఘాల నాయకులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సొమ్మొకడిది సోకు మరొకరిది

రేషన్ షాపులలో ఇచ్చే బాస్తాలపై ప్రధాని ఫోటో పెట్టాలి

ప్రజాధనంతో కాంగ్రెస్ ప్రభుత్వం దుష్ట ప్రచారం

బిజెపి జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ

**నారాయణపేట నవంబర్ 16(జనం సాక్షి):**



కేంద్ర ప్రభుత్వం ఉచితంగా గరిబ్ అన్నా అంత్యోదయ యోజన ద్వారా ప్రతి రేషన్ కార్డులో ప్రతి ఒక్కరికీ 5 కిలోల బియ్యం పంపిణీ చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం తామే ఇస్తున్నట్లు బాస్తాలపై సిఎం, మంత్రి, మాజీ ప్రధాని ఇందిర గాంధీ ఫోటోలు ముద్రించి దుష్ట ప్రచారం సాగిస్తున్నదని నారాయణపేట జిల్లా బిజెపి లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ ఒక ప్రకటనలో తీవ్రంగా ఆక్షేపిం చారు. సొమ్ము ఒకరిది సోకు ఒకరిదిగా వ్యవహరిస్తున్న దని అన్నారు. కరోనా కాలం నుంచి కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలో ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తూ పేదల ఆకలి తీరుస్తున్నారని అన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం తామే ఇస్తున్నట్లు బస్తాలు పంపిణీ చేస్తూ డంబాచారం చేస్తున్నదని విమర్శించారు. అంతే కాకుండా బియ్యం ఉచితంగా ఇస్తున్న ప్రధాని నరేంద్రమోడీ ఫోటో పెట్టకపోవడం దారుణమని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల కోసం ప్రజాధనాన్ని దుర్విని యోగం చేస్తూ బస్తాలు పంపిణీ చేస్తూ ఇప్పటి నుంచే ప్రచారం నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ దుష్ట ప్రచారం పై ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలని కోరారు.అభివృద్ధి మరిచి గ్యారెంటీలు మరిచి బాస్తాలపై సిగ్గు లేకుండా ఆరు గ్యారెంటీ లను ముద్రించిన ఈ ప్రభుత్వానికి ప్రజలే రానున్న స్థానిక ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని కోరారు.

# మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

**జిల్లా డైరెక్టర్ పుంజనూరు ఆంజనేయులు**



**మాగనూర్ నవంబర్ 16 (జనం సాక్షి)**

కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఈ నెల 25 26,27 తేదీన జరగబోయే తెలంగాణ రాష్ట్ర మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం 4వ మహాస భలను విజయవంతం చేయాలని మత్స్య సంపద అభివృద్ధికి బడ్జెట్ లో 5వేల కోట్ల నిధులు కేటాయించాలని మత్స్య సహకార సంఘం డైరెక్టర్ పుంజనుర్ ఆంజనేయులు కోరారు. ఆదివారం మండల కేంద్రం బస్టాండ్ చౌరస్తాలో మహ సభల పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల నుండి 500 మంది ప్రతినిధులు హాజరవుతారనీ తెలిపారు. మొదటి రోజు 25న మత్స్య కారుల మహా ప్రదర్శన ర్యాలీ బహిరంగ సభ ఉంటుందని జిల్లాలో ఉన్న మత్స్య కారులు భారీ సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. మత్స్యకారులకు 6 లక్షల రూపా యలు ఎక్స్ గ్రేషియో, ప్రతి మత్స్య సహ కారం సొసైటీ భవన నిర్మాణానికి ప్రభుత్వం 20 లక్షల రూపా యలు మంజూరు చేయాలనీ, ప్రతి సొసైటీ కి 20 లక్షల రుణ సౌకర్యం కల్పించాలనీ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో అధునాతన చేపల మార్కెట్ ఏర్పాటు చేయాలనీ చేపలకు మద్దతు ధర కల్పించాలనీ, నాణ్యమైన ఉచిత చెప పిల్లలు ఇవ్వాలని కోరారు. కబ్జాలకు గురైన చెరువులను శాటిలైట్ ద్వారా సర్వే చేసి హద్దులను నిర్ణయించాలని ప్రభుత్వాన్ని కోరారు.50 సంవత్సరాలు నిండిన మత్స్య కార్మికునికి పింఛన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమం లో మత్స సహకార సంఘం కార్యదర్శి గడ్డం నరేష్ డైరెక్టర్లు వాకిటి శ్రీనివాసులు వర్కర్ ఆంజనేయులు వర్కర్ నరేష్ సీనియర్ నాయకులు భరత్ కుమార్ ఆదినారాయణ ఉజ్జల్లి రాజు దండు శేఖరయ్యా కోల్పూర్ నర్సింలు వాకిటి హనుమం తు పుంజనూరు మహాదేవ్ లంగటి వాబయ్య అంజప్ప తదితర మత్స్య కార్మికులు పాల్గొన్నారు.

# వైభవంగా అంజన్న విగ్రహ ప్రతిష్ట



**కోడేర్/ నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, నవంబర్ 16(జనంసాక్షి):**
నాగర్ కర్నూల్ జిల్లా కోడేరు మండలం రాజాపూర్ గ్రామంలోని శ్రీశ్రీశ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో ఆదివారం ఉదయం గణపతి ఇంద్ర దిగ్పాలకుల పూజ,కూర్మండం, ఆంజనేయ హెూమం, యంత్రస్థాపణ, అభిషేకం,ప్రత్యేక పూజలు అర్చకులు సుమలత భాస్కరశర్మ, సంతోష్ భరద్వాజ్ పూజలు నిర్వహించి శ్రీ అభయ ఆంజనేయ స్వామి విగ్రహాన్ని ప్రతిష్టించారు.అనంతరం మంగళహారతితో స్వామివారికి తమలపాకు,నిమ్మ కాయ,పూలమాలతో అలంకరించి నైవేద్యం సమర్పించా రు.భక్తులు పంతులు కుర్వ నాగేంద్రం ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమా లతో కోలాహెూలంగా ఆలయ ప్రాంగణంలో జైశ్రీరామ్,జై హనుమాన్, గోవింద నామస్మరణతో మారు మ్రోగింది.చుట్టుపక్కల గ్రామాల నుండి వచ్చిన భక్తులు కొబ్బరికాయలు కొట్టి,మొక్కులు తీర్చుకొని,తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో చీమర్ల ప్రభాకర్ రెడ్డి,మన్నె గోవర్ధన్ రెడ్డి,చీకిరాల పట్టాభి,మన్నెవెంకటరెడ్డి,జైపాల్ రెడ్డి, హనుమంత్ రెడ్డి,బి. తిరుపతిరెడ్డి ,రఘునాథ్ రెడ్డి,ఆర్.రాముడు, మాజీ ప్రజా ప్రతినిధులతో





పాటు వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.



# కొమురవెల్లి మల్లన్నను దర్శించుకున్న కలెక్టర్ హైమావతి

**కొమురవెల్లి (జనం సాక్షి)**
మల్లికార్జున స్వామి వారి దేవాలయానికి జిల్లా పాలనాధికారి హైమావతి దేవాలయానికి వచ్చి ప్రత్యేక పూజలు చేసుకుని అనంతరం జాతర స్వామివారి కళ్యాణం మరియు బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల గురించి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని దేవాలయ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండాలని భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూసుకోవాలని దేవాలయ ఈవో టంకశాల వెంకటేష్ తో చర్చించారు స్వామివారి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసుకున్న అనంతరం అర్చకులు వేద ఆశీర్వచనం మరియు స్వామివారి ప్రసాదం శేష వస్త్రములు కలెక్టర్ గారికి అందించారు ఈ సందర్భంగా ఏఈఓ బుద్ధి శ్రీనివాస్ ఆలయ ప్రధాన అర్చకులు మహదేవుని మల్లికార్జున్ సానా చారి మల్లయ్య స్వామి ముఖ్య అర్చకులు ఆంజనేయులు మనోహర్ డిపిఓ ఎంపీడీవో ఆలయ పర్యవేక్షకులు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# ఖిల్లాలో ఘనంగా జాతీయ పత్రిక దినోత్సవం



**ఖిల్లా ఘనపురం, నవంబర్, 16,(జనం సాక్షి):** ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలోని స్థానిక పాత్రికేయుల భవనం లో ఆదివారం మండల పాత్రికేయులను స్థానిక ఎ. ఎస్సై.సత్యం గౌడ్, కమ్మరి గోపిలు జాతీయ పత్రిక దినోత్సవ సందర్భంగా పాత్రికేయులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఏ. ఎస్సై. సత్యం గౌడ్ మాట్లా డుతూ సమాజాన్ని నిత్యం మేలుకొలుపుతూ వార్తలు వ్రాస్తూ నిత్యం ప్రజల శ్రేయస్సు కోరే మంచి వ్యక్తులు విలేకరాలు అని భవిషత్తులో అందరు విలేకరులు కూడా సమా జానికి మరింత ఉపయోగపడే వార్తలు వ్రాయాలని మంచి పేరు తెచ్చుకోవా లని తెలిపారు. ఈ కార్యక్రమం లో సామజిక కార్యకర్త కమ్మరి గోపాల్, పంతులమ్మ శేఖర్ రెడ్డి పురుషోత్తం,వేలేకరులు కృష్ణయ్య, సత్యం ఆకుల, విజయ్, యాదయ్య, శాంత కుమార్, సాయి లు తదితరులు పాల్గొన్నారు.

# వివాహం వేడుకల్లో వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**గద్వాల నడిగడ్డ,నవంబర్ 16 (జనం సాక్షి)**
జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని పారడైజ్ ఫంక్షన్ హాల్,స్టార్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన వివాహం వేడుకలో పాల్గొని నూతన వధూ వరులకు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అక్షింతలు వేసి ఆశీర్వదించారు. అదే విధంగా గద్వాల టౌన్ రాంప్రసాద్ ఫంక్షన్ హాల్ నందు ఎంగేజ్మెంట్ వేడుకలలో పాల్గొని కాబోయే నూతన వధూవరు లను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కురువ హనుమంతు,మాజీ ఎంపీపీ విజయ్,మాజీ జెడ్పిటిసి రాజశేఖర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్ మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు,నాయకులు ఉరుకుందు యుగంధర్ గౌడ్,నజీర్ అహ్మద్, సుదర్శన్, విజయ్ భాస్కర్ రెడ్డి,హరిప్రసాద్ గౌడ్, అన్వర్,గోపి,మల్లేష్ గౌడ్, ఫర్టిలైజర్ మహమ్మద్ ఖలీల్,బాలాజీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# తల్లిదండ్రులకు పాదుక పూజ వారి త్యాగాలకు గుర్తింపు

## పిల్లలకు సేవ బాధ్యత గౌరవించడం నేర్పుతుంది

## శ్రీపురంలో తల్లిదండ్రులకు వైభవంగా పాదుక పూజ

**నాగర్ కర్నూల్, నవంబర్ 16(జనంసాక్షి):**
శాస్త్రోక్తంగా శ్రీ సత్య సాయి వ్రతం భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శత జయంతి ఉత్సవాల్లో భాగంగా శ్రీ సత్యసాయి సేవా సమితి నాగర్ కర్నూల్ వారి అనుబంధ కార్యక్రమంలో భాగంగా శ్రీపురంలో గ్రామోత్సవం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఆదివారం నాడు ఉప్పల తిరుపతయ్య, పుష్ప దంపతులచే సత్యసాయి వ్రతాన్ని స్వామివారి భక్తులచే శాస్త్రోక్తంగా నిర్వహిం చారు. శ్రీపురం లోని బాల వికాస్ విద్యార్థులచే 11 మంది తల్లిదండ్రులకు పాదుక పూజను వేదమంత్రో చరణల మధ్య నిర్వహించారు. తల్లిదండ్రుల పాదుక పూజ చేయడం అనేది వారి త్యాగాలకు ప్రేమకు కృతజ్ఞతలు తెలిపి ఒక విశిష్టమైన ప్రక్రియ అని అన్నారు. వారిని గౌరవించడమే కాకుండా సేవ చేయాలనే బాధ్యతలు పిల్లలకు నేర్పుతుందని కుటుంబ బాంధవ్యాలను బలోపేతం చేస్తుందని, తల్లిదండ్రులను దైవ సమానంగా చూడాలని భారతీయ సంస్కృతిని ప్రతిబింబిస్తుందని అన్నారు. శ్రీపురం గ్రామపంచాయతీ పరిధిలో పనిచేస్తున్న కార్మికులను, గ్రామ పరిధిలో వైద్య ఆరోగ్య సేవలు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి అందిస్తున్న ఆశా వర్కర్లలను సత్య సాయి సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు.అనంతరం స్వామివారి విభూతి ప్రసాదం, తీర్థ ప్రసాదాలతో పాటు అన్నప్రసాదాన్ని సామూహికంగా పంపిణీ చేశారు.స్వామివారి సేవకులు రాఘవ నందన్ స్వామివారి భక్తి పూర్వక విషయాలను వివరించారు. అనంతరం గ్రామంలో బాబా వారి పల్లకి సేవ ఆధ్యాత్మిక భజనలతో వైభవంగా ఊరేగించారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి కన్వీనర్ హకీం విశ్వప్రసాద్, శ్రీ సాయి ప్రశాంతి చారిటబుల్ సేవా ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి ఏలిమ ఈశ్వరయ్య, మహిళా కన్వీనర్ మిడిదొడ్డి సువర్ణ, యువత కన్వీనర్ గంధం భాస్కర్, గ్రామస్తులు, సత్యసాయి భక్తులు, బాల వికాస్ విద్యార్థులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



# గృహప్రవేశానికి హాజరైన మాజీ ఎంపీ రావుల



**ఖిల్లా ఘనపురం, నవంబర్ 16, (జనం సాక్షి):**
ఖిల్లా ఘనపురం మండల కేంద్రం లోని స్థానిక బి ఆర్ ఎస్ నాయకులు కృష్ణయ్య గౌడ్ కుమారుడు పవన్ నూతన గృహ ప్రవేశనికి ఆదివారం మాజీ ఎం.పి. రావుల చంద్రశేఖర్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి కృష్ణయ్య గౌడ్ కుటు ంబ సభ్యులకు నూతన గృహప్రవేశ శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు రాళ్లకృష్ణయ్య , సౌమ్య నాయక్, మాజీ సర్పంచ్ లు టి.బాలస్వామి,వెంకటరమణ, సురేందర్, ప్రతాప్, బుచ్చిబాబు, గొడుగు సత్యం, టి.అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ స్కూల్ తరగతులు ప్రారంభం

**మెదక్, నవంబర్ 16 (జనం సాక్షి):** మెదక్ జిల్లా కొల్చారం మండలం రంగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓపెన్ స్కూల్ 10వ తరగతి మరియు ఇంటర్మీడియట్ తరగతులకు ఆదివారం మొదటిసారిగా క్లాసులు నిర్వహించారు. అలాగే ఎన్రోల్ అయిన విద్యార్థినీ విద్యార్థులకు పదో తరగతి ఇంటర్మీడియట్‌కి సంబంధించి బుక్స్ పంపిణీ చేయడం చేశారు. ఓపెన్ స్కూల్ తరగతులకు పదో తరగతి నుండి 38 మంది, ఇంటర్మీడియట్ నుంచి 45 మంది క్లాసులకు హాజరయ్యారు. ఉపాధ్యాయులు ఆర్ శ్రీధర్ రెడ్డి, ఓం ప్రకాష్ క్లాసులు తీసుకున్నారు.



# ప్రజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి



## భాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**రేవల్లి, నవంబర్ 16 (జనంసాక్షి)**
ఏదుల మండలంలోని చీర్కపల్లి గ్రామానికి చెందిన గడ్డిగోపుల నారమ్మ (90 సంవత్సరాలు) శనివారం రాత్రి మరణించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మేఘ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి మానవతా దృక్పథంతో బాధిత కుటుంబానికి మేఘన్న అభయహస్తం ద్వారా ఆర్థిక సాయం 5000/- అందించారు. ఈ కార్యక్రమంలో రేవల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాడల పర్వతాలు, రేవల్లి, ఏదుల మండలాల యూత్ అధ్యక్షులు జమ్మి మల్లేష్ యాదవ్, రేవల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సురేష్ గౌడ్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పరుశరామ్, నాయకులు రవి , రాజేష్, శేషయ్య, కాశీమ్, కోటయ్య బాధిత కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మన నేస్తాలు పుస్తకాలు

**- సాహితి కళావేదిక అధ్యక్షులు పలుసు శంకర్ గౌడ్**




**వనపర్తి బ్యూరో నవంబర్16 జనంసాక్షి**
జిల్లా కేంద్ర గ్రంథాలయం వనపర్తి 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా పుస్తకాల వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాహితి కళావేదిక అధ్యక్షులు పలుసు శంకర్ గౌడ్ 200 పుస్తకాలు గ్రంథాలయానికి అందజేశారు. రామశర్మ సాహిత్యానికి సంబంధించిన 100 పుస్తకాలు,ఇతర పుస్తకాలు 100 అందజేశారు ఈ సందర్బంగా శంకర్ గౌడ్ మాట్లాడుతున్నారు పుస్తకాలు మన నేస్తాలు అందరు పుస్తకాలు చదివే అలవాట్లను పెంపొందించుకోవాలన్నారు.కార్యక్రమంలో నాగరాజు,కవి జన జ్వాల, లైబ్రేరియన్ శ్రీనివాసులు, తేజ కుమార్ ,చైతన్య చెన్నయ్య గ్రంథాలయం సిబ్బంది పాఠకులు పాల్గొన్నారు.

## వివాహానికీ హాజరైన ప్రముఖులు

**- వెంకట్ రాంరెడ్డి ఆర్థిక సహాయం**

**శివ్వంపేట నవంబర్ 16 జనంసాక్షి :** శివ్వంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అటెండర్ రాములు కూతురి వివాహానికి ఆదివారం జరిగింది. ఈ వివాహానికి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ చింతల వెంకట్ రాం రెడ్డి, మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, బీఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, సొసైటీ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి లతో పాటు ప్రముఖులు హాజరై నూతన వదూవరులను ఆశీర్వాధించారు. అంతకుముందు సొసైటీ చైర్మన్ చింతల వెంకట్ రాం రెడ్డి సొసైటీ తరపున 10 వేల రూపాయలు అలాగె తన సొంత డబ్బుల నుంచి మరో 5 వేల రూపాయలు వారికి అందజేశారు. ఈ వివాహానికి హాజరైన వారిలో పాక్స్ డైరెక్టర్లు తదితరులు ఉన్నారు.













**వనపర్తి బ్యూరో నవంబర్16 జనంసాక్షి**
మాజీ జెడ్పిటిసి సోలిపురం రవీందర్ రెడ్డి మాతృమూర్తి మృతి పరామర్శించి నివాళులు అర్పించిన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి. ఖిల్లా ఘణపురం,మండలం సోలిపురం గ్రామానికి చెందిన మాజీ జెడ్పిటిసి, సింగిల్ విండో మాజీ చైర్మన్ తేనేటి రవీందర్ రెడ్డి, మాతృమూర్తి పద్మమ్మ శనివారం మధ్యాహ్నం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి,ఆదివారం ఉదయం వారి కుటుంబాన్ని పరామర్శించి పద్మమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారి తల్లి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందిందని కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఖిల్లా ఘణపురం సింగిల్ విండో అధ్యక్షులు మురలీధర్ రెడ్డి మాజీ ఎంపీపీ క్యామ వెంకటయ్య, వెంకట్రావు,రమేష్, మాజీ ఎంపీటీసీ విజయలక్ష్మి మాజీ సర్పంచ్ సతీష్ ఆగారం ప్రకాష్, శ్యాంసుందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఏదుల మండలం చీర్కపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త మాజీ సర్పంచ్ తల్లి నారమ్మ మృతి చెందడంతో ఆదివారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాడల పర్వతాలు, యూత్ ప్రెసిడెంట్ మల్లేష్, సురేష్ గౌడ్, రాంచందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**గొప్ప మనసు చాటుకున్న ఎమ్మెల్యే**
**తల్లిదండ్రుల జ్ఞాపకార్థం**
చేయూత అనాధాశ్రమాని కి 6 లక్షల విలువగల వాహన వితరణ చేసిన ఎమ్మెల్యే.
ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియజేసిన అన్నదాశ్రమ నిర్వాహకులు
వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి మరోసారి తన గొప్ప మనసును చాటుకున్నారు. చిట్యాల చేయూత అనాధాశ్రమానికి తమ తల్లిదండ్రులు కీర్తిశేషులు సాయి రెడ్డి, వెంకటమ్మ, జ్ఞాపకార్థం, 6 లక్షల విలువ గల వాహనాన్ని అందించారు. కన్నతల్లిదండ్రులను సరిగా చూసుకొని ఈరోజుల్లో తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఆశ్రమానికి వాహనాన్ని అందించి ఎమ్మెల్యే తన గొప్ప మనసును చాటుకున్నారని, చేయూత అనాధాశ్రమ నిర్వాహకులు శ్రీనివాస్ రెడ్డి వాపోయారు.చేయూత అనాధాశ్రమం నుంచి గ్రామాలలోని అనాధ వృద్ధులకు భోజనాన్ని అందించేందుకు ఈ వాహనాన్ని ఉపయోగించినట్లు నిర్వాహకుడు శ్రీనివాసరెడ్డి తెలిపారు.మానవత్వం గల ఇలాంటి గొప్ప నాయకులు కలకాలం ప్రజాసేవలోనే ఉండాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వనపర్తి మండల మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, మైనార్టీ నాయకులు రహీం, చిన్నమందడి మాజీ సర్పంచ్ సూర్య చంద్రారెడ్డి,అంకుర్ వెంకటరెడ్డి, ఆర్యభవన్ శ్రీనివాస్, వనపర్తి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వారికి ఆదిత్య కాంగ్రెస్ పార్టీ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్, లక్కాకుల సతీష్, సంస్థ ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**అనాధాశ్రమంలో పెళ్లికి**
**హాజరై ఆశీర్వదించిన ఎమ్మెల్యే**
వనపర్తి మండలం చిట్యాల గ్రామ శివారులోని చేయూత అనాధాశ్రమంలో ఆదివారం నిర్వహించిన వివాహానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి,హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. 2004 సంవత్సరం అనాధగా ఆశ్రమంలో చేరిన,మాధవి పెరిగి పెద్దదయింది ఈ క్రమంలో ఆశ్రమ నిర్వాహకులు శ్రీనివాస్ రెడ్డి దంపతులు అమ్మాయికి జటప్రోలు గోపులాపురం గ్రామానికి చెందిన సందీప్ రెడ్డి తో వివాహం నిర్వహించారు. ఆదివారం అనాధాశ్రమం లో నిర్వహించిన ఈ వివాహానికి వనపర్తి శాసనసభ్యులు,తూడి మేఘారెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనాధలను చేరదీసి వారి బాగోగులు చూసుకుంటూ భవిష్యత్తు బాగును కోరి వివాహం జరిపిస్తున్న ఆశ్రమ నిర్వాహకులు శ్రీనివాస్ రెడ్డి దంపతులను ఎమ్మెల్యే అభినందించారు.ఈ కార్యక్రమంలో వనపర్తి మండల మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, మైనార్టీ నాయకులు రహీం,చిన్నమందడి మాజీ సర్పంచ్ సూర్య చంద్రారెడ్డి, అంకుర్ వెంకటరెడ్డి, ఆర్యభవన్ శ్రీనివాస్, వనపర్తి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వారికి ఆదిత్య కాంగ్రెస్ పార్టీ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్, లక్కాకుల సతీష్, సంస్థ ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.
ఇరానీ చాయ్ హోటల్లు ప్రారంభించిన ఎమ్మెల్యే
వనపర్తి పట్టణం కొత్త బస్టాండ్ వెనకాల పెద్దమందడి మండలం మనిగిల్ల గ్రామానికి చెందిన నరసింహా రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన ఇరానీ చాయ్ హోటల్ ను ఆదివారం శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ప్రారంభించారు.దినదినాభివృద్ధి చెందుతున్న వనపర్తి పట్టణంలో ఇలాంటి వ్యాపార సముదాయాలను ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఇరానీ డూడ్ చాయ్ హోటల్ ప్రారంభించిన నరసింహా రెడ్డి ని ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మండల మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, మైనార్టీ నాయకులు రహీం, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**పలు వివాహాలకు హాజరైన ఎమ్మెల్యే**
వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి గారు ఆదివారం పెద్దమందడి మండలంలో పలు వివాహాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. పెద్దమందడి మండల కేంద్రంలోనీ శ్రీ చెన్నకేశవ స్వామి ఫంక్షన్ హాల్లో నిర్వహించిన జ్ఞానేశ్వర్ గారి కూతురు వివాహానికి హాజరైన ఎమ్మెల్యే నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి ఫోటోలు దిగారు. పెద్దమందడి మండల కేంద్రానికి చెందిన గట్టు రత్నయ్య గారి కుమారుడు వివాహానికి సైతం ఎమ్మెల్యే హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పెద్దమందడి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యువకులు తదితరులు పాల్గొన్నారు.
పల్స్ హాస్పిటల్‌ను సందర్శించిన ఎమ్మెల్యే
వనపర్తి కొత్త బస్టాండ్ వెనకాల ఇటీవల నూతనంగా నిర్మించిన పల్స్ ఆసుపత్రిని ఆదివారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా వైద్యులు శ్రీనివాసులుతో ఆస్పత్రి వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. వైద్యవృత్తి చాలా గొప్పదని వైద్యాన్ని వ్యాపారంగా చూడకుండా నిరుపేదలకు నాణ్యమైన వైద్యం అందించాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో వనపర్తి మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి మైనార్టీ నాయకుడు రహీం ఆసుపత్రి వర్గాలు వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చట్టం ప్రకారం 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి

– కల్వకుర్తి బీసీ నాయకులు డిమాండ్




**కల్వకుర్తి నవంబర్ 16(జనం సాక్షి)**
చట్ట ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు కల్పించిన తరవాత నే లోకల్ బాడీ ఎన్నికలు నిర్వహించాలి అని కల్వకుర్తిలో బీసీల న్యాయ దీక్ష చేపట్టారు. బీసీ రిజర్వేషన్ సాధన దీక్ష లో బీసీ నాయకులు మాట్లాడుతూ.. రిజర్వేషన్ అనేది బీసీల హక్కు. చట్ట ప్రకారం 42 శాతం రిజర్వేషన్లు కల్పించి ఎలక్షన్ కు పోవాలి అని అన్నారు. రాష్ట ముఖ్యమంత్రి అల్ పార్టీ నాయకులను ప్రధానమంత్రి వద్దకు తీసుకొని పోవాలని వక్తలు పిలుపునిచ్చారు. ప్రజా ఉద్యమాల ద్వారానే బీసీ లకు న్యాయం జరుగుతుందని పొలుసటీన్ కాంట్రోల్ బోర్డు సభ్యులు బాలాజీ సింగ్ అన్నారు. కల్వకుర్తి మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేయవలిసిన విధంగా అన్ని చేసింది బీజేపీ పార్లమెంట్ లో మాత్రమే చట్టం చేసి 9%ష్ట్ర% షెడ్యూల్ పెట్టాలి అని అన్నారు. బీసీ జాక్ కన్వీనర్ కొమ్ము శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ సీఎంకి బీసీలకు న్యాయం చేసే ఇష్టం లేదు అని ఉంటే మంత్రి పదవులలో, కార్పొరేషన్ పదవుల్లో అదే విధంగా బడ్జెట్ నిధులు కేటాయించి బీసీలకు న్యాయం చేసేవాడు అని అన్నారు. కార్మిక నాయకుడు మణికంఠ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ కలిపించకపోతే రాష్టం అగ్ని గుండం అవుతుంది అన్నారు. ఈ కార్య క్రమంలో కల్వకుర్తి బీసీ నాయకులు సదానందం, రాజేందర్, కనుగుల జంగయ్య , నాయకులు ఆంజనేయులు, నాయకుడు గడ్డమీది వెంకటయ్య, ఎంఆర్పీఎస్ నాయకుడు వీరస్వామి, విద్యార్థి సంఘం నాయకుడు భాస్కర్ ప్రజాపతి, జాగృతి నాయకుడు దారమోని గణేష్, బీసీ మహా సభ నాయకుడు అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# బ్రిడ్జి మరమ్మతులు చేయించిన సామాజిక వేత్త వేణుమోహన్ గుప్తా

**మాల్యాల కుటుంబం సేవలు అభినందనీయం - సీపీఐ సహాయ కార్యదర్శి కత్తుల భాస్కర్ రెడ్డి**





**చేర్యాల (జనంసాక్షి) నవంబర్ 16 :** జనగామ నియోజకవర్గం,చేర్యాల మండలం కడవేరుగు బ్రిడ్జి వద్ద రోడ్డు సక్రమంగా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని దృష్టిలో పెట్టుకొని పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన సామాజిక సేవకుడు మాల్యాల వేణుమోహన్ గుప్తా వెంటనే స్పందించి సొంత ఖర్చులతో మరమ్మతులు చేయించారు. వారిని పలు గ్రామాల ప్రజలు అభినందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చేర్యాల నుండి కడవేరుగు,పోతిరెడ్డి పల్లి, నాగపురి, యాదగిరిగుట్ట, హైదరాబాద్ కు వెళ్లే ఈ రహదారి పై నిత్యం వందలాదిమంది రాకపోకలు కొనసాగిస్తుంటారని, ఇదే రహదారిలో కడవెరుగు వద్ద బ్రిడ్జి నిర్మాణం పూర్తయిందని రోడ్డు నిర్మాణ పనులు అసంపూర్తిగా కాంట్రాక్టర్ వదిలేశాడు. ఈ రహదారిపై ఇతర గ్రామాలకు వెళ్లే వాహనా దారులు, గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారరని, జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశానుసారం ప్రజలు పడుతున్న బాధలు చూడలేక ఆదివారం సుమారు ఇరవై ఐదు వేల రూపాయల విలువగల మట్టి, మొరం, పోయించి ప్రయాణికుల ఇబ్బందులను తీర్చారు. ఈ సందర్భంగా సిపిఐ మండల సహాయ కార్యదర్శి కత్తుల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ మాల్యాల వేణు గుప్తా సేవలు వారి సేవాగుణం ఎంతో అభినందనీయమని వారు పోతిరెడ్డి పల్లె గ్రామంలోనే కాక, ఇతర ప్రాంతాల్లో అనేక సేవా కార్యక్రమాలు చేశారని తెలిపారు. అలాగే వారు కడవేరుగు బ్రిడ్జి వద్ద రోడ్డు మరమ్మత్తులు పనులు చేయించడం చాలా అభినందనీయమని,నిత్యం వందలాది వాహనాలు వెళ్లే రోడ్డు మరమ్మతులు చేపించి చుట్టుపక్కల గ్రామాల ప్రజల అభిమానాన్ని చురగొన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కోట వెంకటస్వామి,పెంబర్ల రాము,తిరుపతి,కత్తుల ప్రభాకర్ రెడ్డి,లింగంపల్లి సురేష్,కొక్కొండ రాములు,ఆరుట్ల వినీత్, బాగోతం బాలచంద్రం, కడవేరుగు గ్రామస్తులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# అర్జున్ పట్ల, కమలాయపల్లి చేర్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోకి



**చేర్యాల/మద్దూరు నవంబర్ 16 (జనంసాక్షి) :**
ప్రజలకు మెరుగైన, వేగవంతమైన పోలీస్ సేవలను అందించాలనే ఉద్దేశ్యంతో సిద్ధిపేట జిల్లా చేర్యాల మండలం పరిధిలోని అర్జునపట్ల–కమలాయపల్లి గ్రామాలను ఇకపై చేర్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోకి మారుస్తున్నట్లు జిల్లా ఉన్నతాధికారులు ప్రకటించారు. ఈ రెండు గ్రామాలు గతంలో భౌగోళికంగా చేర్యాల మండలంలో ఉన్నప్పటికీ, పరిపాలనా సౌలభ్యం కోసం మద్దూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉండేవి. ఈ సందర్భంగా గ్రామస్తులకు నూతన పరిధి గురించి తెలియజేయడానికి పోలీస్ అధికారుల పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించడానికి అర్జునపట్ల గ్రామంలో ఆదివారం ఒక ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు.
పరిపాలనాపరమైన, భౌగోళిక పరమైన సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ రెండు గ్రామాలను ఇప్పుడు చేర్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోకి మార్చారు.
ఈ మార్పు వల్ల గ్రామస్తులకు పోలీస్ సేవలు మరింత త్వరగా, అందుబాటులో లభిస్తాయని అధికారులు తెలిపారు. ఏదైనా సమస్య వచ్చినప్పుడు లేదా ఫిర్యాదు చేయాల్సి వచ్చినప్పుడు, వారు ఇకపై దగ్గరలోని చేర్యాల పోలీస్ స్టేషన్‌ను సంప్రదించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో చేర్యాల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీను, చేర్యాల సబ్-ఇన్‌స్పెక్టర్ నవీన్, మద్దూరు పోలీస్ స్టేషన్ సబ్-ఇన్‌స్పెక్టర్ షేక్ మహబూబ్ పాల్గొన్నారు.




## రాజకీయ హెూదా మారినా స్నేహం అలాగే..

- ఎమ్మెల్యే ఖాలే యాదయ్య

**కొండాపూర్ నవంబర్ 16 (జనం సాక్షి )**
ఇరవై సంవత్సరాల క్రితం పక్కపక్క మండలాల్లో ఒకేసారి ఎంపీపీగా ఎన్నికై ప్రజాసేవలో ముద్రవేసిన చిలకాల మిత్రులు, కొండాపూర్ మాజీ ఎంపీపీ డప్పు యాదయ్య – చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యల మధ్య సాగుతున్న స్నేహబంధం మరోసారి వెలుగులోకి వచ్చింది. తమ ఆత్మీయ మిత్రుడి కుటుంబ సంతోషానికి భాగస్వామ్యమవుతూ చేవెళ్ళ ఎమ్మెల్యే యాదయ్య హాజరై డప్పు యాదయ్య కూతురు వివాహానికి ఆశీర్వాదాలు అందించారు. వివాహ వేడుకలో ఎమ్మెల్యేను గౌరవపూర్వకంగా స్వాగతించిన మిత్రుడు యాదయ్య "పదవులు మారినా, బాధ్యతలు మారినా – స్నేహం మాత్రం మారకుండా కొనసాగుతున్న గొప్ప ఉదాహరణ ఇదే" అని ఆనందం వ్యక్తం చేశారు. నాయకుల అనుబంధాన్ని ప్రశంసిస్తూ, "ఇలాంటి స్నేహం రాజకీయాలకు మించి మనిషితనాన్ని చాటుతుంది" అని అభిప్రాయపడ్డారు. పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, బంధువులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రముఖులు



**చేర్యాల (జనంసాక్షి) నవంబర్ 16 :** చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామానికి చెందిన గాజుల సంధ్య-స్వర్గం సతీష్‌ల వివాహ వేడుకలు ఆదివారం చేర్యాల మండల కేంద్రంలోని భద్రకాళి ఫంక్షన్ హాల్ లో అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ చేర్యాల మండల అధ్యక్షులు కొమ్ము రవి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్, నాయకులు వలబోజు నర్సింహా చారి, పోరండ్ల వెంకటేశ్వర్లు, తోళ్ల సత్యం, జర్నలిస్టు తాడెం యాదగిరి, వెంకటేష్, రాజు తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## తెలంగాణ ఉద్యమకారుణ్ణి పరామర్శించిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

**సదాశివపేట నవంబర్ 16(జనం సాక్షి) :**
తెలంగాణ ఉద్యమకారుడు, బిఆర్ఎస్ పార్టీ నాయ కుడు నవాబు రాచిరెడ్డి అంత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారన్న విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆదివారం సదాశివపేటలో రాచిరెడ్డి ఇంటికి వెళ్లి పరామర్శి ంచి, రాచిరెడ్డి ఆరోగ్య పరిస్థితుల గురించి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకు న్నారు. రాచిరెడ్డి కుటుంబ సభ్యులను అధైర్య పడవద్దని, మెరుగైన వైద్య అందేలా చూస్తామన్నారు. అన్ని రకాలుగా అండగా ఉంటా మని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు చీల మల్ల న్న, పెద్ద గొల్ల ఆంజనేయులు,మాజీ మార్కెట్ కమి టీ వైస్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి, బిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి పిల్లిగుండ్ల వీరేశం పాల్గొనారు.



# వివాహ వేడుకల్లో... మాజీ మంత్రి

**వనపర్తి బ్యూరో నవంబర్16 జనంసాక్షి**

వనపర్తి మండలం చిట్యాల సమీపంలో ఉన్న చేయూత అనాధాశ్రమంలో జరుగుతున్న వివాహ వేడుకలో పాల్గొని మాధవి, సందీప్ రెడ్డి నూతన వధూవరులను మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆశీర్వదించారు. బి.ఆర్.ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు నాగం తిరుపతి రెడ్డి ఆహ్వాన మేరకు హైదరాబాద్ శంషాబాద్ పై పెయిర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన మనస్విని,రంజిత్ సాయి ల వివాహనికి హాజరై నూతన వధూవరులను,మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆశీర్వదించారు.ఖిల్లా ఘనపురం మానాజిపేట్ గ్రామానికి చెందినా కొల్లి మైబు వెంకటమ్మ దంపతుల కుమారుడు కొల్లి వెంకటేష్ వివాహ మహోత్సవంలో భాగంగా మున్నూరు కాపు



ఫంక్షణాల్లో నూతన వధూవరులను మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆశీర్వదించారు.
మాజీ మంత్రి వెంట బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పద్మమ్మ భౌతిక కాయానికి నివాళులు

వనపర్తి నియోజకవర్గం, ఖిల్లా ఘనపూర్ మండలం, సొలిపూర్ గ్రామానికి చెందిన బిఆరెస్ పార్టీ మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ బాలిశ్వర్ రెడ్డి మాతృమూర్తి, తేనెటీ పద్మమ్మ , నేడు అనారోగ్య కారణంగా మృతి చెందారు. విషయం





తెలుసుకొని నేడు వారి స్వగృహానికి వెళ్లి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.బీ అర్ ఏస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## వివాహ వేడుకల్లో కర్రోళ్ళ స్వప్న భాస్కర్

**రేవల్లి, నవంబర్ 16 (జనంసాక్షి)**

గోపాలపేట మండల కేంద్రంలోనీ హరిజనవాడ కాలానికీ చెందిన బూరాన్ లక్ష్మి భారతి, బాబు ల వివాహానికి బండరావిపాకుల గ్రామానికి విచ్చేసి నూతన వధూ వరులను కర్రోళ్ళ స్వప్న భాస్కర్ ఆశీర్వదించారు. అదేవిధంగా గోపాలపేటలో ఈదమ్మ గడ్డ కాలనికీ చెందిన లంకల సాయి కుమార్, మాధవి ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## ఈడబ్ల్యూ ఎస్ ఘనత నరేందర్ మోడీదే



**మల్దకల్ నవంబర్ 16 (జనంసాక్షి)**

జోగులాంబ గద్వాల్ జిల్లా సమీపంలోని ఆదివారం నదిఅగ్రహారం దగ్గరరెడ్ల కార్తీకమాస వన భోజన కార్యక్రమానికిబిజెపి యువ నాయకురాలు డికె.స్నిగ్ధరెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా బిజెపియువ నాయకురాలు డికె.స్నిగ్ధ రెడ్డి మాట్లాడుతూ రెడ్లలో ఉన్న పేద రెడ్లను గుర్తించి ఆదుకోవాలని అన్నారు.పది మందికి ఆదర్శంగా నిలవాలని,కేంద్ర ప్రభుత్వం అగ్రవర్ణాలలో కూడా పేద వాళ్ళు ఉన్నారని గుర్తించి వారికి ఈడబ్ల్యూ ఎస్ ద్వారా 10 %రిజర్వేషన్ తీసుకు వచ్చిన ఘనత ప్రధాన మంత్రి నరేంద్రమోదీదని అన్నారు. ఐక్యమత్యంగా ఉండి అందరికీ ఆదర్శంగా నిలవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి,జిల్లా కోశాధికారి మిర్జాపురం రామచంద్రరెడ్డి,జిల్లా బిజెవైఎం అధ్యక్షుడు వెంకటేశ్వర రెడ్డి,మల్దకల్ మండల అధ్యక్షుడు తిరుపతి రెడ్డి,బిజెపి సీనియర్ నాయకులు బాలేశ్వర్ రెడ్డి, అశోక్ రెడ్డి,కోట్లవీరేశ్ రెడ్డి,గీత రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ఖేలో ఇండియాకు ఎంపికైన రీతికా రాథోడ్

**ఉర్కొండ నవంబర్ 16, (జనం సాక్షి)**



ఖేలో ఇండియా ఉమెన్స్ లీగ్ 2025 కు నాగర్కర్నూల్ జిల్లా ఉరుకొండ మండలంలోని ఊరుకొండ పేట గ్రామపంచాయతీలోని ఠాగూర్ తండ కు చెందిన కరాటే మాస్టర్ కిరణ్ నాయక్ కూతురు రితికా రాథోడ్ ఎంపికయింది. మేడ్చల్ జిల్లాలో జరగబోయే పెన్కాక్ సిలాట్ ఖేలో ఇండియా ఉమెన్స్ లీగ్ -2025 కు తుంగల్ ఈవెంట్‌లో పాల్గొననుంది. రీతికా రాథోడ్ కల్వకుర్తి ఎస్ పి ఆర్ సెమీ రెసిడెన్షియల్ స్కూల్ లో 5వ తరగతి చదువుకుంటూ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగింది. రీతిక రాథోడ్ ఎంపికపై నాగర్ కర్నూలు జిల్లా కరాటే అసోసియేషన్ చైర్మన్ ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి అభినందించారు.

## కరాటే విద్యార్థులకు బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలు



**రేవల్లి నవంబర్ 16 (జనంసాక్షి)**

గోపాల్ పేట్ మండలంలోని బుద్ధారం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రౌండు లో విద్యార్థులకు కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ ఎగ్జామినర్ కరాటే మాస్టర్ రాగిరి సురేందర్ ఆధ్వర్యంలో బెల్టు గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ కరాటే గ్రేడింగ్ పరీక్షలకు గోపాల్పేట విద్యార్థులు 66 మంది పాల్గొనగా 28 మంది ఉత్తీర్ణత సాధించారు. ఎల్లో బెల్ట్ విభాగంలో 1. యోగేష్, 2. అక్షయ, 3. సాయి, ఆరెంజ్ విభాగంలో 1. జై బాబు, గ్రీన్ బెల్ట్ విభాగంలో 1. చైత్ర, 2. నిత్య, 3. మనోజ్, 4. హుస్సేన్, 5. వెంకటేష్, 6. జై బాబు, 7.మణికంఠ, 8. నిఖిల్, 9. వరుణ్ 10. శ్రావ్యా, బ్లూ బెల్ట్ విభాగంలో 1. హర్షిత్, పర్పుల్ బెల్ట్ విభాగంలో 1. వెన్నెల బుద్ధారం గ్రామ విద్యార్థులు ఎల్లో బెల్ట్ విభాగంలో 1. సుశాంత్, 2. జశ్విత 3. సౌమ్యశ్రీ 4. సారిక, 5. జయ భారతి, 6. సామ్రాట్,7. భవిష్, 8. మహాన్స్, 9. భరత్, 10. జోషిక్ రామ్, 11. ఉమేష్, 12. ఠాగూర్ ఈ కరాటే విద్యార్థులు ఉదయం నుండి కరాటే బెల్టు గ్రేడింగ్ పరీక్షల్లో పలు విన్యాసాలు చేసి అందర్నీ అబ్బురపరిచారు. కర్ర సాము నాంచాక్ జిమ్నాస్టిక్స్ కటాస్ స్పైరింగ్ అన్ని మూమెంట్స్ పర్ఫెక్ట్‌గా చేసి బెల్టు గ్రేడింగ్ లో ఉత్తీర్ణత సాధించారు. ముఖ్యఅతిథిగా గోపాల్పేట ఎస్సై నరేష్ కుమార్ విద్యార్థులను అభినందించి వారికి బెల్టులను అందజేశారు. అదేవిధంగా విద్యార్థుల తల్లిదండ్రులు కూడా విద్యార్థులను అభినందించారు. ఇన్స్ట్రక్టర్ నిఖిల్ యాదవ్, పవన్ విద్యార్థులను అభినందించారు.

## తెలంగాణ చరిత్రను నలుదిశల చాటాలి



**నారాయణపేట నవంబర్ 16 (జనం సాక్షి):**

58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ఆదివారం జిల్లా గ్రంథాలయ శాఖ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు తెలంగాణ చరిత్ర అంశం పై వ్యాస రచన పోటీలు నిర్వహించగా ఈపోటిల్లో 60మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈసందర్భంగా లైబ్రేరియన్ శిల్ప మాట్లాడుతు విద్యార్థుల మేదశక్తిని పెంచుతుందని సంస్కృతి సాంప్రదాయంతో పాటు జ్ఞానోదయం కలిగెందుకు ఈపోటీలు దోహద పడతాయని తెలంగాణ చరిత్ర ను నలుదిశల చాటాలని అన్నారు. ఈకార్య క్రమంలో గ్రంథాల సిబ్బంది పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లలితా పరమేశ్వరీ ఆలయంలో చండి యాగం, లక్షదీపోత్సవం



శ్రీ లలితా పరమేశ్వరి ఆలయం వ్యవస్థాపకులు దేవి ఉపాసకుడు యజ్ఞ క్రతువు బ్రహ్మశ్రీ సోమయాజుల రవీంద్ర శర్మ ఆధ్వర్యంలో చండీ యాగం, లక్ష దీపోత్సవం, తులాభారం.

**తూప్రాన్ నవంబర్ 16(జనం సాక్షి):**

తూప్రాన్ పురపాలక పరిధిలోని వెంకటాపురం (పిటి) గ్రామంలోనీ శ్రీ లలితా పరమేశ్వరీ దేవీ ఆలయంలో ఆదివారం రోజు లక్షదీపోత్సవం కనుల పండుగగా జరిగింది ఆలయ వ్యవస్థాపకులు, దేవీ ఉపాసకులు సోమయాజుల రవీంద్ర శర్మ ఆధ్వర్యం లో జరిగిన ఈ కార్యక్రమానికి నలుమూలల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా ఉదయం అమ్మవారి మహాపూజ, చండీయాగం, మహాన్యాస పూర్వక శత రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం అమ్మవారి కృపాకటాక్షంతో జన్మించిన చిన్నారులకు తులాభారం నిర్వహించగా, సహస్ర లింగార్చన, లక్ష బిల్వార్చన భక్తి వాతావరణంలో కొనసాగింది.
సాయంత్రం సంధ్యా వేళలో ఆకాశదీపం వెలిగించడంతో ఆలయ ప్రాంగణం ప్రకాశవంతమైంది. అనంతరం భక్తులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్న లక్షదీపోత్సవం, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. మొత్తం కార్యక్రమం పూర్ణ భక్తి పరశంలో ముగిసింది. దేవాలయ ఆహ్వానము తో అశేష భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజల లో పాల్గొన్నారు. లలితా పరమేశ్వరీ దేవీ ఆలయం వెంకటాపురంలో లక్ష దీపోత్సవ మహోత్సవం శ్రీ అమ్మవారి అనుగ్రహంతో విజయంగా నిర్వహించబడినవి. దేవీ ఉపాసకులు సోమయాజుల రవీంద్ర శర్మ గారి ఆధ్వర్యంలో ఈ రోజున జరిగిన లక్షదీపోత్సవ మహోత్సవాలలో పాల్గొన్న ప్రతి భక్తునికీ ఆలయ వర్గం మనః పూర్వక ధన్యవాదాలు తెలుపుచున్నద కార్యక్రమ ముఖ్యాంశాలు ఇలా ఉన్నాయి: అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారుభక్తుల ఆదరణ, అమ్మవారి అనుగ్రహం ఈ మహోత్సవాన్ని అత్యంత విజయవంతంగా నిలిపాయి. లలితా పరమేశ్వరీ దేవి అంటూ భక్తులు నినదించారు.

# రేవంత్ రెడ్డి తయారు చేసిన బాంబ్ కవిత



- జాగృతి ఒక బోగస్ సంస్థ
- మాజీ ఎంపీపీ హరికృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్

**శివ్వంపేట నవంబర్ 16 జనంసాక్షి :** కెసిఆర్ రాజకీయ జీవితంలో హరీష్ రావు ఒక సాధారణ కార్యకర్త వలె తన వెన్నంటే ఉండి ఈరోజు బీఆర్ఎస్ పార్టీ ప్రతిపక్ష హోదా నిర్వహణలో కీలక భూమిక పోషిస్తున్న వ్యక్తి హరీష్ రావు అని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాదరణ కలిగిన నాయకుడిపై కల్వకుంట్ల కవిత అవాకులు చివాకులు పేలడం మానుకోవాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ లు పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రమైన శివ్వంపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లాలలో హరీష్ రావు పర్యటిస్తూ, ఏక్కడ ఏ సమస్య వచ్చినా గంటల వ్యవధిలోనే అక్కడ వాలిపోతూ అక్కడీ యంత్రంగాన్నీ, ప్రభుత్వానికి చెమటలు పట్టించే నాయకుడు హరీష్ రావు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజా అభిమానం ఉన్నటువంటి నాయకుడిని దెబ్బ తీయాలని ఒక కుంచింత ఆలోచనతో కవిత వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. ఆమెకు ఎల్లప్పుడూ సంపాదన, డబ్బు ధ్యాస తప్ప మరోక యావ లేదని వారు విమర్శించారు. జాగృతి అనే ఒక భోగస్ సంస్థను స్థాపించి, దానిని కాంగ్రెస్ కు బి పార్టీగా మార్చి వేసిందన్నారు, ఇటీవల కాలంలో కవిత సిద్దిపేటకు వెళ్లిన, అదిలాబాద్ పోయిన, మెదక్ కు వచ్చిన నాకు ఇక్కడ పోటీ చేయాలనుంది, నాకు అక్కడ పోటీ చేయాలని ఉన్నదని ఆమె పేర్కొనడం కవిత రాజకీయ అజ్ఞానానికి పరాకాష్ట నిదర్శనమని, గతంలో కేసీఆర్ ఆమెకు ఎంపీగా అవకాశం ఇస్తే, నిజామాబాద్ ప్రజల తిరస్కరణకు గురై, ఓటమి చెంది, అదే భ్రాంతిలో తమ పార్టీ రాష్ట్ర నాయకత్వమైన హరీష్ రావు, కేటీఆర్ పై ఆమె తప్పుడు ఆరోపణలు చేస్తూ కాలం వెళ్లదీస్తుందని పేర్కొన్నారు. అహంకారం, ఆహంభావంతో హరీష్ రావు మీద చూపిస్తే తాము చూస్తూ ఊరుకునే ప్రసక్తి లేదని వారు హెచ్చరించారు. కవిత మొన్న నర్సాపూర్ కు వచ్చిన సమయంలో విలేకరుల సమావేశంలో కవిత మాట్లాడుతూ నా వద్ద ఎటువంటి ఆధారాలు లేవు, నేనైతే చెప్తున్నా, అంటూ నిరాధారమైన ఆరోపణలు చేస్తున్న అని వారందరి సమక్షంలో కవిత ఒప్పుకోవడం జరిగిందన్నారు. ఇప్పటికైనా కవిత హరీష్ రావు పై పిచ్చి ప్రకటనలు ఆపకపోతే ప్రజల నుంచి ఆమె ప్రతిఘటనలు ఎదుర్కోవాల్సి వస్తుందని హరికృష్ణ, రమణ గౌడ్ లు హెచ్చరించారు. కల్వకుంట్ల కవిత వ్యాఖ్యలను మండల పార్టీ తరుపున తాము తీవ్రంగా ఖండిస్తున్నామని, నిన్న మొన్నటి వరకు ఆమెకు నర్సాపూర్ ఎక్కడ ఉంటుందో, తెలియదని ఆమె నర్సాపూర్లో పర్యటిస్తే, ఆమె వెంట పట్టుమని పదిమందికి కూడా లెరని వారు ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం చేసేది వదిలిపెట్టి, బీఆర్ఎస్ రాష్ట్ర నేతలను టార్గెట్ చేయడం ఆమె నీతిమాలిన తనానికి నిదర్శనమని స్పష్టం చేశారు. ప్రాంతీయ వలయ రహదారి ఏ ప్రాంతం నుంచి వెళ్తుంది, అలైన్మెంట్ అసలు ఎక్కడ ఉన్నదో కవితకు తెలియదని హరికృష్ణ, రమణా గౌడ్ లు పేర్కొన్నారు, జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, సీఎం రేవంత్ చేతిలో రిమోట్ కంట్రోల్ గా మారిపోయిందని వారు గుర్తు చేశారు. తమ నాయకుడు హరీష్ రావుకు 400 ఎకరాల ఫామ్ హౌస్ ఎక్కడ ఉన్నదో కవిత వచ్చి చూపించాలని వారు విజ్ఞప్తి చేశారు, ఆమె చేసిన తప్పుడు ఆరోపణలు తప్పుడు ప్రకటనలు ఆమె విజ్ఞతకే వదిలేస్తున్నామని తెలియజేశారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీటీసీ ఆకుల ఇందిరా శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ లు నాగేశ్వర్ రావు, మేకల యాదిరెడ్డి, నాయకులు వెంకటేష్ తదితరులు ఉన్నారు.

**కేటీఆర్ హరీష్ రావు పేర్లు ఉచ్చరించే హక్కు కవితకు లేదు**

**- జడ్పీ మాజీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్**



**శివ్వంపేట నవంబర్ 16 జనంసాక్షి :** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత దిగజారుడు రాజకీయాలు మానుకోవాలని జిల్లా పరిషత్ మాజీ కో ఆప్షన్ సభ్యులు మన్సూర్ హితావు పలికారు. ఆదివారం ఆయన శివ్వంపేటలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ పుణ్యామా అనీ ఆమె నిజామాబాద్ ఎంపిగా, ఎమ్మెల్సీ గా ఎన్నికై, ఈ రోజు పార్టీని విమర్శిండం కవిత దిగజారుడు రాజకీయానికి నిదర్శనమన్నారు. పార్టీ అధినేత కేసీఆర్ కూతురు కాబట్టే ఇన్ని రోజులు ఓపిక పట్టమని వివరించారు. గతంలో లిక్కర్ రాణి అవతారం ఎత్తి, లిక్కర్ కేసులో, జైలుకు వెళ్లడంతోనే 2023లో పార్టీ అధికారం కోల్పోవడం జరిగిందన్నారు. కేసీఆర్ లేకపోతే కవిత అడ్రస్ ఉండదని, ఉద్యమాలగడ్డ మెదక్ వచ్చి కేటీఆర్, హరీష్ రావు లను విమర్శించడం ఆమె చౌకబారుతనానికి నిదర్శనం అని అన్నారు. హరీష్ రావు కు రెడ్డిపల్లి, చిప్పల్ తూర్తి లో 400ఎకరాల్లో ఫార్మ్ హౌస్ ఉందని చెప్తుంటే, ఆమె అవివేకంతో మతిభ్రమించి మాట్లాడుతు న్నారని మన్సూర్ గుర్తు చేశారు. హరీష్ రావు ప్రజల్లో ఉన్న వ్యక్తి, మీ లాగా పార్ట్ టైమ్ పొలిటిషన్ కాదని, హరీష్ రావు కు ఫార్మ్ హౌస్ ఉందని నిరూపించకపోతే కవిత ను అడుగడుగునా అడ్డుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికయినా అవగాహనతో మాట్లాడాలని ఆయన సూచించారు. నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మా రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గంలో పార్టీ బలమైన శక్తిగా ఎదిగిందని, ఈ నియోజకవర్గంలో జరగబోయే స్థానికసంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురావేస్తామని మన్సూర్ ధీమా వ్యక్తం చేశారు.



## చట్టబద్ధతతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి

ప్రజా ప్రభుత్వంలో ప్రతి వర్గానికి న్యాయం జరిగేలా కృషి చేస్తామని అన్నారు. బీసీ జాగృతి సేన, బీసీ జేఏసీ లు బీసీల కోసం చేస్తున్న కార్యక్రమాలు వారి అభివృద్ధికి దోహదం చేస్తాయని అన్నారు. మాజీ మంత్రి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు పోరాటం కొనసాగాలని, పార్టీలపరంగా రిజర్వేషన్లు అంటే సరైనది కాదని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేశాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని, 42 శాతం రిజర్వేషన్ల అమలుకు పార్టీలకు అతీతంగా పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు. మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ మాట్లాడుతూ వెంటనే బీసీలకు చట్టబద్ధతతో కూడిన 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం బిసి జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ మాట్లాడుతూ దీక్ష చేపట్టిన ఈ ప్రాంతంలోనే ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ జాతీయ నాయకులు, పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీ స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు రెండు శాతం రిజర్వేషన్లను అమలు చేస్తామని హామీ ఇచ్చారని, కానీ వర్షాకాల పార్లమెంట్ సమావేశాలలో బీసీ రిజర్వేషన్ల గురించి చర్చించలేదని, రాష్ట్రంలో బీసీల జనాభా 50 శాతం పైగా ఉన్న స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని ఒప్పుకున్న ఇచ్చిన హామీని అమలు చేయకుండా 50 శాతం సీలింగ్ విధానం సాకుతో ఎన్నికలకు వెళ్లే ఆలోచనను ప్రభుత్వ విరమించుకొని చట్టబద్ధతతో కూడుకున్న 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అగ్రకుల పేదలకు 10 శాతం ఈ డబ్లు ఎస్ రిజర్వేషన్లు అమలు చేసినప్పుడే 50 శాతం సీలింగ్ విధానాన్ని ఎత్తివేశారని అన్నారు. కార్యక్రమంలో బీసీ నాయకులు పిట్టల మురళి, ప్రనిల్ చందర్, శ్రీకాంత్, ఉమా శంకర్ గౌడ్, నడిమింటి శ్రీనివాస్, రఘునందన్ చారి, నిరంజన్, నర్సింలు, శేఖర్, శ్రీనివాస్, శ్రావణ్, శివరాములు, వెంకటేష్, గోపాల్, మాధవి, రాధిక, శివాని, స్రవంతి, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## విమార్ట్ ప్రారంభించిన మంత్రి రాజనర్సింహ



అధ్యక్షులు నగేష్ యాదవ్ రాయికోడ్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బాలాజీ నర్సింలు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విదర్శన్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ప్రభాకర్, బిసి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఆర్, కిష్టయ్య నాయకులు మల్లన్న, ఒగ్గు విట్టల్, మల్లేష్ యాదవ్, పాండు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చింది మరచిపోయారా ?

మారి పార్టీని భ్రష్టు పట్టిస్తుందని మండిపడ్డారు. మెదక్ జిల్లా పర్యటనలో బాగంగా కవిత మాట్లాడిన తీరు పై వారు మండిపడ్డారు. లిక్కర్ కేసులో అడ్డంగా దొరికిన నీతి వాక్యాలు చెప్పడమే మిటని వారు ప్రశ్నించారు. బిఆర్ఎస్ పార్టీ నీకు రాజకీయ జన్మ నిస్తే నువ్వు అలాంటి పార్టీ మీద కత్తి దూస్తున్నావని అన్నారు. ఎంపీగా ఓడిపోతే పార్టీ ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చింది మర్చిపోయావా అని సూటిగా ప్రశ్నించారు. లిక్కర్ కేసులో అడ్డంగా దొరికితే నీకు పార్టీ అండగా ఉండడమే కాకుండా కేటీఆర్, హరీష్ రావు నీకు ఎంత సహాయం చేశారో మర్చిపోయావా అన్నారు. ఏళ్లకు ఏళ్లు అధికారం, పదవులు అనుభవించి ఇప్పుడు అధికారం పోగానే రాళ్లు విసురడం సమంజసం కాదన్నారు. నీ స్వార్థం కోసం, నీ వ్యాపారాల కోసం, తల్లి లాంటి పార్టీ మీద, కన్న తండ్రి కేసిఆర్ మీద, బిఆర్ఎస్ నాయకుల మీద నోరు పారేసుకుంటే ఖబర్దార్ అని హెచ్చరించారు. అధికారం ఉన్న రోజుల్లో గుర్తురాని సామాజిక తెలంగాణ అధికారం పోగానే మీకు గుర్తుకు వచ్చిందా? అధికారం పోగానే మహిళా సాధికారత గుర్తుకు వచ్చిందా? 10ఏండ్ల తెలంగాణ లో అభివృద్ధి గుర్తుకు రాలేదా. .. జైలు గోడలు చూస్తే గానీ ఇవన్నీ గుర్తుకు రాలేదా కవితకే తెలియాలి అన్నారు. జాగృతి జనం బాట అని ఎవరికి మేలు చేస్తున్నావో ప్రజలందరూ చూస్తున్నాని అన్నారు. హరీష్ రావు తండ్రిని కోల్పోయిన బాధలో కూడా జూబ్లీహిల్స్ ఎన్నికల విషయంలో ఎంత చేయాలో అంత చేశారని, ఒకవైపు తండ్రి చనిపోయిన బాధను దిగమింగుకుంటూ, వేలాదిగా తరలి వచ్చిన అభిమానులను కలుస్తూ... మరోవైపు ఉదయం సాయంత్రం జూబ్లీహిల్స్ ఎన్నికల పై సంబంధిత నాయకులతో సమీక్షలు నిర్వహించారని గుర్తు చేశారు. 2023 ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయిందని, అలాంటి కష్ట కాలంలో కూడా బిఆర్ఎస్ పార్టీకి అండగా ఉన్నది ఉమ్మడి మెదక్ జిల్లా లో పది స్థానాలకు 7స్థానాల్లో బిఆర్ఎస్ గెలిచిందంటే అది హరీష్ రావు గారి వల్ల కాదా అని ప్రశ్నించారు. నిజామాబాద్ లో నువ్వు ఉండి ఏం చేశావు. నీ స్వార్థం కోసం, నీ ఆస్తులు పెంచుకోవడం కోసం, నీ వ్యాపార ప్రయోజనం కోసం ఆలోచించావు తప్ప ఏనాడైనా పార్టీ గురించి ఆలోచించావా? నిజామాబాద్ లో చెల్లని రూపాయి మెదక్ వచ్చి నీతులు చెబువా అన్నారు. రేవంత్ రెడ్డి డైరెక్షన్లో పనిచేసే బదులు, కాంగ్రెస్ కండువానే కప్పుకోవచ్చు కదా అని సూచించారు. నువ్వు ఎవరి పక్షం.. ప్రతిపక్షమా అధికార పక్షమా.. ప్రజల పక్షమా లేక రేవంత్ పక్షమా? సమాధానం చెప్పు దమ్ము ఉందా అన్నారు. నువ్వు ఎవరు వదిలిన భానమో, ఎవరి మేలు కోసం పని చేస్తున్నవో అందరికీ తెలుసన్నారు. కవిత మాట్లాడిందే రేవంత్ మాట్లాడుతడు, రేవంత్ మాట్లాడింది కవిత మాట్లాడుతది ఇదే కదా నువ్వు చేసేది అన్నారు.కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావు, బిఆర్ఎస్ నాయకుల మీద నోరు పారేసుకోవడం మానేయ్ అని హెచ్చరించారు. సమావేశంలో జిల్లాలోని బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## చలి... బాబోయ్!



రాత్రిపూట చలిగాలుల తీవ్రత ఎక్కువైంది. రాత్రిపూట చలిగాలుల తీవ్రత ఎక్కువైంది చాలాచోట్ల కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. పలు ప్రాంతాల్లో చలి ఎక్కువగా వణికిస్తున్నది రాత్రిపూట ప్రజలు బయటకు వెళ్లాలంటే జంకుతున్నారు.

## ఘనంగా రెడ్ల కార్తీకమాస వన భోజనం

**- హాజరైన ఎమ్మెల్యే సతీమణి - పరమశివుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే సతీమణి**





**గద్వాల నడిగడ్డ,నవంబర్ 16 (జనం సాక్షి)** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని నది అగ్రహారం నందు ఆదివారము కృష్ణానది ఒడ్డున పవిత్రమైన కార్తీక మాసం సందర్భంగా రెడ్డి సేవాసమితి ఆధ్వర్యంలో రెడ్ల కార్తీకమాస వన భోజన మహోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి హాజరయ్యారు. ఎమ్మెల్యే సతీమణి కి రెడ్డి సేవా సమితి మహిళా సమితి సంఘం నాయకులు శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. పవిత్రమైన కార్తీకమాసం సందర్భంగా గద్వాల ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి ఆ పరమశివుడికి, తులసి చెట్టుకి ప్రత్యేక పూజలు నిర్వహించి శివుని ఆశీస్సులను పొందడం జరిగింది. ఎమ్మెల్యే సతీమణి కి రెడ్డి సేవా సమితి, మహిళా సమితి సంఘం నాయకులు, నాయకు రాలు శాలువా కప్పి జ్ఞాపకం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, పటేల్ ప్రభాకర్ రెడ్డి, సీతారాం రెడ్డి,విక్రమ్ సింహారెడ్డి, పిఎసిఎస్ ఛైర్మన్ తిమ్మారెడ్డి,ఆలయ కమిటీ డైరెక్టర్ రాధా రెడ్డి, రెడ్డి సేవాసమితి అధ్యక్షుడు రాజారెడ్డి, ప్రధాన కార్యదర్శి రంగారెడ్డి, నాయకులు భీమ్ రెడ్డి నరేందర్ రెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, నాయకులు కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు



**గద్వాల నడిగడ్డ,నవంబర్ 16 (జనం సాక్షి) :** జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఆదివారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు రిబ్బన్ కట్ చేసి పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు మాట్లాడుతూ 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా గ్రంథాలయంలో ఉన్న అన్ని విభాగాల పుస్తకలను కాంపిటేటివ్ ఎగ్జామినేషన్ ప్రిపేర్ అయ్యే గ్రంథాలయ పాఠకులందరికీ అన్ని పుస్తకములను అందుబాటులో ఉండే విధంగా ఉంచామని అన్నారు. పాఠకులు నిత్యం గ్రంథాలయంలో పోటీ పరీక్షలు ప్రిపేర్ అవుతూ ఉన్నారనీ, ప్రస్తుత పరిస్థితుల్లో పుస్తక పఠనం అనేది చాలా అవసరం అని గ్రంథాలయ పాఠకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బలరాం, శ్రీనివాసరెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి, యువరాజు, గ్రంథాలయ పాఠకులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## ఫోటో జర్నలిస్ట్ కుటుంబాన్ని పరామర్శించిన వంగ రాజేశ్వర్ రెడ్డి



**- 10,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేత**

**సిద్దిపేట,నవంబర్ 16 (జనం సాక్షి)** చిన్నకోదూరు మండలం గంగాపూర్ గ్రామానికి చెందిన ఇటీవలే జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రమాదవశాత్తు ఫోటో జర్నలిస్ట్ ఎర్రోళ్ల నర్సయ్య(రమేష్) సతీమణి సునీత అకాల మరణం చెందగా,తన కూతురు కాలు విరిగింది తీవ్ర శోకసంద్రంలో ఉన్న కుటుంబాన్ని వంగ రాజేశ్వర్ రెడ్డి పరామర్శించారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో ఫోటో జర్నలిస్ట్ నర్సయ్య సతీమణి మృతి చెందగా,తన కూతురు కాలు విరిగి ఆ కుటుంబం తీవ్ర విషాదంలో ఉన్న నేపథ్యంలో వారి నివాసానికి చేరుకుని ఆయన సంతాపం వ్యక్తం చేశారు,వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పిన వంగ రాజేశ్వర్ రెడ్డి , బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా నిలబడుతామని 10,000 ఆర్థిక సహాయం చేసి భరోసా ఇచ్చారు. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన సునీత గారి చిత్ర పటానికి నివాళు లర్పించారు తన కూతురు కి ధైర్యంగా ఉండాలని, ఆ కుటుంబం త్వరగా ఈ విషాదం నుండి కోలుకోవాలని ఆకాంక్షించారు.

## హాస్టల్‌కు వెళ్తూ తప్పిపోయిన విద్యార్థి



**హత్నూర, నవంబర్ 16 (జనం సాక్షి)** తాతను వెంట బెట్టుకుని హాస్టల్‌కు వెళ్తున్న విద్యార్థి మార్గ మధ్యలో తప్పిపోయిన సంఘటన సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్ఐ శ్రీధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని బోర్పట్ల గ్రామానికి చెందిన పుట్టి గురుప్రసాద్ (15) మండల కేంద్రమైన హత్నూర లోని ప్రభుత్వ బాలుర వసతి గృహంలో 8వ తరగతి చదువుతున్నాడు. నవంబర్ 14వ తేది ఉదయం విద్యార్థి గురుప్రసాద్ తన తాత శ్రీనివాస్‌తో కలిసి బోర్పట్ల గ్రామం నుంచి బస్సులో హత్నూర హాస్టల్‌కు బయలుదేరారు. దౌల్తాబాద్ బస్టాండ్ లో దిగి హత్నూర వెళ్ళేందుకు ఆటో ఎక్కగా టాయ్ లెట్ కు వెళ్ళొస్తానని తాతకు చెప్పి ఆటో దిగి కాసాల రోడ్డు వైపు వెళ్ళి ఎంతసేపటికీ తిరిగి రాలేదు. బాబు ఆచూకీ కోసం అక్కడ చుట్టూ పరిసర ప్రాంతాలు,బంధువుల వద్ద ఎంత వెతికినా జాడ కనిపించలేదు.బాలుడి తాత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ధాన్యం కొనుగోలు వెంటనే ప్రారంభించకుంటే ఆందోళన బాట : సిపిఐ

రాలేదన్న సాకుతో కొనుగోలు చేయటం లేదన్నారు. పానుగల్, కేతేపల్లి, మహమ్మదాపురం, రే మద్దుల తదితర గ్రామాల్లో తేమశాతం వచ్చిందని అధికారులేచెబుతున్నారని అక్కడ కేంద్రాలు ఎందుకు ప్రారంభిం చలేదని ప్రారంభించలేదని ప్రశ్నించారు. ఇంతవరకు మండలంలో ఒక్క గింజ ధాన్యం కూడా కొనలేదన్నారు. ఇటీవల రెవెన్యూ అదరపు కలెక్టర్ పానిగల్ ఎమ్మార్వో ఆఫీసులు సందర్శించి ధాన్యం వెంటనే కొనాలని ఆదేశాలు జారీ చేసిన సంబంధిత అధికారులు స్పందించకపోవడం విడ్డూరమ న్నారు. ధాన్యం ఎక్కువగా ఎండితే ధాన్యం తరుగు వస్తుందని ఆందోళన చెందుతున్నారన్నారు. తమది రైతు ప్రభుత్వమని ప్రచారం చేసుకుంటున్నారని, ఆచరణలో అది కనిపించటం లేదన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతుల సమస్యలను పరిష్కరించకుంటే సిపిఐ వారి పక్షాన పోరాడుతుందన్నారు. జిల్లా కార్యవర్గ సభ్యులు మాజీ సర్పంచ్ కళావతమ్మ, సిపిఐ మండల కార్యదర్శి డంగు కురుమయ్య, మాజీ వార్డు సభ్యుడు పెంటయ్య, గ్రామ శాఖ కార్యదర్శి చిన్న నారాయణ, పరశురాముడు, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## వివాహ విందుకు హాజరైన ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి



**శివ్వంపేట నవంబర్ 16 జనంసాక్షి :** నగరం లోని బోయిన్ పల్లి ప్రాంతానికి చెందిన నాకీర్తి కృష్ణ మంజుల దంపతుల కుమార్తె హరిత వివాహం మండల కేంద్రమైన శివ్వంపేట గ్రామానికి చెందిన వజ్జ అంజయ్య రాణి దంపతుల కుమారుడు సతీష్ తో ఇటీవల జరిగింది. ఆదివారం శివ్వంపేట మండలం చండీ గ్రామ శివారులోని జెఎస్ఆర్ గార్డెన్ లో జరిగిన వివాహ విందు శుభకార్యానికి నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె నూతన దంపతులకు శు భాకాంక్షలు తెలియజేసి, ఆశీర్వాదించారు. ఈ సమయంలో ఆమె వెంట మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రమణ గౌడ్, పార్టీ నాయకులు కొత్తపేట యాదగౌడ్, ఆర్. వెంకటేష్, కుటుంబ సభ్యులు వజ్జ మాణయ్య, వజ్జ రాములు, వజ్జ శేఖర్, వజ్జ రాజు, వజ్జ నాగరాజు తదితరులు ఉన్నారు.

## సాయి కేపీఆర్ కాలనీలో వైన్స్‌కు అనుమతులు ఇవ్వొద్దు

**ఎక్సైజ్ సూపరిండెంట్‌కు కాలనీవాసుల వినతి**

**చేర్యాల నవంబర్ 16 (జనంసాక్షి) :** శ్రీ సాయి కేపీఆర్ కాలనీలో వైన్స్, పర్మిట్ రూం ప్రారంభించడానికి ప్రయత్నం చేస్తున్నారని కోరుతూ తమ కాలనీలో వైన్స్ ను నిర్మించొద్దని అభ్యంతరం తెలుపుతూ కాలనీ ప్రతినిధుల ఆధ్వర్యంలో ఆదివారం సిద్దిపేట జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్, చేర్యాల ఎక్సైజ్ సిఐ లకు పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశానికి కాలనీ అధ్యక్షులు ఆరేళ్ల వీర మల్లయ్య అధ్యక్షత జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. కేపీఆర్ కాలనీలో వందలాది కుటుంబాలు నివసిస్తున్నాయని, ఎంకేఎం వైన్స్ షాప్ ఏర్పాటు వల్ల వచ్చే ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఎట్టి పరిస్థితుల్లో ఈ స్థలంలో వైన్స్ ఏర్పాటుకు అనుమతులు రాకుండా అడ్డుకోవాలని కాలనీవాసులు తీర్మానం చేశారు.